31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీలు : 8

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 23 :** పోలీస్ విధులు సమర్థంగా నిర్వహించాలంటే శారీరక ద ృఢత్వం, మానసిక ఆరోగ్యం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆధునిక వ్యాయామశాల (జిమ్)ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది రోజువారీ విధుల్లో అనేక ఒత్తిళ్లు, దీర్ఘకాలిక డ్యూటీలు, రాత్రి సహారాలు, అత్యవసర పరిస్థితుల్లో పని చేయాల్సి ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో శారీరక ఫిటెనెస్ ఎంతో కీలకమని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని స్పష్టం చేశారు. ఈ జిమ్లో ఆధునిక వ్యాయామ పరికరాలు

-2లో





## ప్రజలకు సమర్థవంతమైన

# సేవలు అందిస్తున్నాం

- జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సమర్థ పనితీరు
- జిల్లాలో 5.05 శాతం తగ్గిన నేరాలు
- పండుగలు, ఎన్నికలు, జాతరలు ప్రశాంతం.
- సంఘటనలు లేకుండా ముగిసిన ఏడాది
- మహిళలు, చిన్నారుల భద్రతే ప్రథమ లక్ష్యం
- డ్రగ్స్ పై జీరో టాలరెన్స్ విధానం అమలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 23:** ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పనితీరు సమర్థవంతంగా ఉందని, నేరాలు 5.05 శాతం తగ్గాయని, పండుగలు, ఎన్నికలు, జాతరలు ప్రశాంతంగా జరిగాయని, మహిళలు, చిన్నారుల భద్రతే ప్రథమ లక్ష్యంగా పని చేస్తున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో గత సంవత్సర కాలంలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా భద్రత చర్యలు మరియు సాధించిన ప్రగతిని మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వార్షిక ప్రెస్మీట్ వివరా లను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించామన్నారు. పండుగలు, ఎన్నికలు, జాతరలు, భారీ సమావేశాల సమయంలో

8లో

- సురక్షిత ప్రయాణంతో రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు చర్యలు.
- గణేశ్ నిమజ్జనంలో ట్రాన్స్‌జెండర్లతో ట్రాఫిక్ నిర్వహణ
- రాష్ట్రంలో రెండో జిల్లా జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్





# గణితం ఒక జీవితం



◆గణితం విజయాలను ప్రభావితం చేస్తుంది

◆అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 23 :** విద్యార్థుల విజయాలలో గణిత శాస్త్రం చాలా కీలకంగా వ్యవహరిస్తుందని, విద్యార్థులకు నూతన ఉత్సాహం కల్పిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బ్రాహ్మణవాడలో గల అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో నేడుకగా నిర్వహించిన టాపర్స్ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా

2లో

## జీవో 252ను

# సవరించాలి

టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇమ్రాన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 23:** మీడియా అక్రి డేషన్ రూల్స్ 2025ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జివో 252ను సవరిం చాలని టిడబ్ల్యూజెఎఫ్ జగి త్యాల జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జివో 252 తప్పుల తడకగా ఉందని, జర్నలిస్టులకు అన్యాయం జరిగేలా జివోను రూపకల్పన చేశారన్నారు. జివో 252తో కొద్ది మంది జర్నలిస్టులకు మేలు చేసి మెజార్టీ జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి జివో 252ను సవరించి జర్నలిస్టుల హక్కులను కాపాడాలని కోరారు.

## సేంద్రియ ఎరువులపై

# కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఏది..?

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 23:** రసాయన ఎరువులు,మందు బస్తాల వినియోగం తగ్గించాలని ఎరువుల కొరుత పెట్టి కేంద్ర ప్రభుత్వం సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు రాయితీ అందించి ఎందుకు ప్రోత్స హించడం లేదని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నా రు.మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శివాజి రైతు గోనె రెడ్డి సంఘం 40 మంది రైతులను శాలువా, మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతన్న దేశానికి వెన్నె ముక లాంటివారని పలు రకాల పరిశ్రమలకు ముడి సరుకులను అందిస్తున్నారన్నారు.వస్త్ర పరి శ్రమ




మొదలుకొని మందుల పరిశ్రమల వరకు రైతుల భాగస్వామ్యాన్ని వరించలే మన్నారు.ఎండ,వాన,చలి అని తేడా లేకుండా కష్టపడుతున్న కర్షకులను గుర్తించి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని అన్నారు.నాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును అందించి రైతులను ఆదుకున్నారని పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పప్పు దినుసులు,నూనె గింజలు పండించిన రైతులకు క్వింటాలకు 200 బోనస్

-2లో

### సేంద్రియ ఎరువులపై

# కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఏది..?

**మొదటి పేజీ తరువాయి...**

అందించిన మాదిరిగా పెరిగిన ధరలకు అనుగుణంగా నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పప్పు దినుసులు, నూనె గింజలు పండించేందుకు రైతులకు క్వింటాలకు రూ.1000 బోనస్ అందించాలన్నారు. నేడు రైతుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కోతుల బెడద అని ఆరుతడి పప్పు దినుసుల పంటను ప్రోత్సహించాలంటే పంటకు నష్టాన్ని కలిగించే కోతుల పునరుత్పత్తి ఆపే ప్రయత్నం చేపడితే సమస్య పరిష్కారం అవుతుందన్నారు.రసాయన ఎరువులు తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వం సేంద్రియ ఎరువుల తయారీకి ఎకరాకు రూ.4 వేలు రాయితీని రైతులకు అందించి ప్రోత్సహించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు ఆన్లైన్ బుకింగ్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాత పద్ధతిలోనే రైతులకు ఎరువులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,శివాజి రైతు గోనె రెడ్డి సంఘం అధ్యక్షులు కుంబాల శ్రీనివాసరెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లాల మల్లారెడ్డి,కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజిరెడ్డి,జిల్లాల గంగారెడ్డి,దమ్మ గంగారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి,సభ్యులు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,మచ్చ శేఖర్, కొయ్యడి మహిపాల్, దాసరి గంగాధర్, కొమ్ముల ఆది రెడ్డి, బొమ్మకంటి నవీన్,కుర్మ సుదర్శన్,జిల్లాల సూర్యం, రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గణితం ఒక జీవితం

**మొదటి పేజీ తరువాయి...**

హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ సందరరేగా డా. నరేందర్రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం ద్వారా ఏ పరీక్షలోనైనా విజయాన్ని సులభంగా సాధించవచ్చని ప్రధానంగా పలు సమస్యలకు పరిష్కారం తెలిపేది గణిత శాస్త్రమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.గణిత శాస్త్రంలో అనేక విషయాలు నేర్చుకునేటివి ఉంటాయని ఆ విషయాలను సమగ్రంగా విశ్లేషణాత్మకంగా తెలుసుకోవాలని సూచించారు భారతదేశంలోని ఘనత శాస్త్రవేత్తలైన భాస్కర, ఆర్యభట్ట చాణిక్య, శకుంతల దేవి, తదితరులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను పాటిస్తూ విజయాలను నమోదు చేయాలన్నారు. వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను సన్మానించారు. ఆనూట్ పరీక్ష అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చాలా గొప్పగా తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించడమే కాకుండా, పరీక్షలో భాగంగా భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేయడం చాలా హర్షించదగ్గ విషయమని, దీని ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీయడమే కాకుండా వారికి పోటీ పరీక్షల పట్ల విశ్వాసాన్ని కల్పిస్తామన్నారు. శ్రీనివాస రామానుజన్ భారతదేశంలో గరించదగ్గ శాస్త్రవేత్త అని, యావత్ ప్రపంచాన్ని తన ఆలోచనలతో ఆలోచింపచేసినటువంటి మహనీయుడని వారిని కొనియాడుతూ వారి రూపొందించినటువంటి సూత్రాలు పద్ధతులు నేటికీ ప్రాచుర్యంలో ఉన్నాయన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి...**

ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఖాళీ సమయాల్లో వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వ్యాయామాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. శారీరక ద ృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా పోలీస్ విధుల్లో ఎంతో అవసరమన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన ప్రాధాన్యాలలో ఒకటని, ఈ జిమ్ ద్వారా సిబ్బందిలో ఉత్సాహం పెరిగి, విధుల్లో మరింత సమర్థత సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కష్టపడుతున్న పోలీస్ సిబ్బందికి ఇలాంటి సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘుచందర్, రాములు ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, కిరణ్ కుమార్, వేణు, సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతలేని కట్టడాల వల్లనే చెక్ డ్యాం కూలింది

- **దీనిపై పూర్తి విచారణ జరుపుతాం**
- **రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 23 :** నాణ్యత లోపం వల్లే మంథని మండలం అడవి సోమన్ పల్లి చెక్ డ్యామ్ కూలి పోయిందని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలోని చెక్ డ్యాంను మంత్రి శ్రీధర్ బాబు అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అడవి సోమన్ పల్లి చెక్ డ్యామ్ గత ప్రభుత్వంలో నిర్మించిందని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేశారు. చెక్ డాం నాణ్యత లేకుండా కూలి పోయిందని చెక్ డ్యామ్ చూస్తుంటే అర్థమవుతుందని మంత్రి తెలిపారు. అడవి సోమన్ పల్లి చెక్ డ్యాం కూలిపోయిన సంఘటనలో ప్రత్యక్ష సాక్షులు ఉన్నారని, సమగ్ర విచారణలో గ్రామస్తుల, ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో నిజ నిర్ధారణ చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత లేకుండా కట్టడం వల్లే చెక్ డాం కూలిపోయి ఉంటుందని, గత ప్రభుత్వం కమీషన్లకు ఆశపడి చెక్ డ్యామ్ నాణ్యతను గాలికి వదిలేసిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన నాణ్యతలేని కాళేశ్వరం ప్రాజెక్ట్, మంథని నియోజకవర్గంలోని చెక్ డాంల వల్ల ఎన్ని పొలాలు బాగుపడ్డాయో, ఎవరు లాభపడ్డారు ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎవరికోసం చెక్ డ్యాంలు నిర్మించారో, ఎవరి లాభం కోసం, ఎవరి కమిషన్ల కోసం నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టారు సమగ్ర విచారణ చేపట్టిన తర్వాత వివరిస్తామని, ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. అధికారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా చెక్ డ్యాం నాణ్యత పైన సమగ్ర విచారణ జరిపి త్వరగా రిపోర్టు సమర్పించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వమని, రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఏ విధంగా లాభపడాలో ఆలోచనతో ముందుకు వెళ్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సర్పంచ్ గట్టు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఇంజనీర్ అధికారులు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల కోఆర్డినేషన్ సభ్యులు, న్యాయవాది శశిభూషణ్ కాచే, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు సెగ్గం రాజేష్, ఉప్పట్ల శ్రీనివాస్, తొట్ల తిరుపతి యాదవ్, మంథని సత్యం, యువజన విభాగం మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెళ్ళి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కేరళ సాంప్రదాయ బద్ధంగా

# మహా పడిపూజ





జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణం లోని అయ్యప్ప స్వామి అలయం లో కేరళ సాంప్రదాయ బద్ధంగా కేరళ మళయాళ తాంత్రి సంజివన్ నంబుద్రి స్వామి 18 వ సారి మాలదారణ పుర్తి చేసుకున్న సందరరేగా హన్మన్ నగర్ కు చెందిన కోమటికోండాపుర్ గ్రామస్తులు ఎల్మి రాజేశ్వర్ మంగళవారం అలయం లో మహపడి పుజలో గణపతి ,సుబ్ర హ్మణ్యం, కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్ర మం,అయ్యప్ప స్వామికి పంచామ ృత అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి.పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 వ దిక్ష సందరరేగా ముద్రవాడి(దర్మదడం), కోబ్బరి చెట్టును స్వికరించారు.అనంతరం నంబుద్రి గురుస్వామి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో భగవత్ గిత ఉండలని, పిల్లలకు దర్మం గురించి నెర్పాలనీ సుచన చేశారు.పూజా కార్యక్రమం అనంతరం గురు సన్మానం జరిగింది.పుజ కార్యక్రమలలో మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్,అలయ ఆలయ కార్య నిర్వహహణ క మిటీ అధ్య క్షుడు గంగుల వివేక్, అలయ గురుస్వామి మంత్రి అం జయ్య, అల యకమిటి అధ్యక్షుడు దో మ్మటి ప్రవిణ్, అలయ కమిటి ఉపధ్య క్షుడు అంకతి భరత్ కుమార్,బసెట్టి హరీష్ ,బండరి మారుతి, అనతుల రమే ష్, ఎలిగేటీ రమేష్, చింత లవకుమార్, ద్యావరశేట్టి వెంకన్న అయ్యప్ప స్వాము లు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### ఓటర్ జాబితా సవరణ

# జాగ్రత్తగా నిర్వహించాలి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 23:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఓటర్ జాబితా మ్యాపింగ్ అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత పాల్గొన్నారు.ఈ సందరరేగా కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను నూతన ఓటర్ జాబితాలో పూర్తిగా సరిచేయాలని ఆమె సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో నమోదైన ప్రతి ఎంట్రీను జాగ్రత్తగా పరిశీలించి తప్పులు లేకుండా సవరించాలని తెలిపారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి, నిర్దేశిత గడువు లోగా అన్ని దశలను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని సూచించారు. అలాగే సంతాన వివరాలను సేకరించి, వారి పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నట్లయితే వాటిని సరిగా మ్యాపింగ్ చేయాలని పేర్కొన్నారు.ఒకే వ్యక్తికి సంబంధించిన సమానమైన వివరాలతో ఉన్న డూప్లికేట్ ఓటర్ ఎంట్రీలను తప్పనిసరిగా గుర్తించి సవరణలు చేపట్టాలని తెలిపారు. బీఎల్ఓలు, ఎమ్మార్వోలు, డీటీలకు మరియు సూపర్వైజర్లు ఓటర్ జాబితా పూర్తిగా తప్పులేకుండా సమర్థవంతంగా రూపొందేలా బాధ్యతతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మార్వో క ృష్ణ చైతన్య, డిప్యూటీ తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభ దాయకం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (23) :** ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభ దాయమని హర్టికల్చర్, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అదికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం రైతులతో ఆయిల్ పాం పంట సాగు పైన వ్యవసాయ విస్తరణ అధికారి రవళిక,హర్టికల్చర్ అదికారి శ్రీలత కంపెనీ ప్రతినిధి గణేష్‌లు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ మరియు ఆయిల్ పామ్ దిగుబడి,ఆయిల్‌పామ్ సాగులో ఇతర పంటలతో పోల్చితే వచ్చే లాభలు గురించి రైతులకి వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ శాఖ, హర్టికల్చర్ అదికారులను కలిసి పాం అయిల్ ప్లాంట్‌లను పోందలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తరి రామానుజం,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య ,సహకారసంఘ మాజీచైర్మన్ అంకతి రాజన్న,అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న,రైతులు గుమ్మల చిన్న భుమన్న,గుజ్జె గంగాధర్, రాధరపు దేవదాస్,దోనికెన రాజేష్, నాంపల్లి వెంకటాద్రి,దుంపెట మహేష్, బస మల్లేశ్,దేశెట్టి రాజన్న,కల్లెడ నరేంధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన సర్పంచ్



**చురకలు విలేకరి,మల్లాపూర్, డిసెంబర్ 23 :** గుండంపల్లి గ్రామం నుంచి మల్లాపూర్ మండల కేంద్రానికి వెళ్లే రోడ్డును మంగళవారం గుండంపల్లి గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ, నర్సయ్య గుంతలు ఏర్పడిన రోడ్డును పూడ్చారు. గత కొన్ని నెలలుగా మండల కేంద్రానికి వెళ్లే దారి మట్టి కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో ట్రాక్టర్లలో మట్టి తెప్పించి చదును చేయించి మరమ్మతులు చేయించారు.కాగా మరమ్మతులు చేపట్టడంతో గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపై ఇదే నా చిత్తశుద్ధి...?

**-డంపింగ్ యార్డున్నా ఎక్కడపడితే అక్కడ చెత్త...**



**చురకలు విలేకరి,మల్లాపూర్,డిసెంబర్ 23 :** మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు ఉన్నా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతో చెత్తపై అధికారులు చిత్తశుద్ది లేదని గ్రామస్తులు, రైతులు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే గొర్రెపల్లి గ్రామంలో వివిధ వార్డుల నుంచి సేకరించిన చెత్త చెదారాన్ని గ్రామ శివారులో డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారు. కానీ డంపింగ్ యార్డు వద్ద చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది వేయకుండా పంట పొలాల వద్ద, గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతో వ్యవసాయ పనులు చేసుకునే రైతులకు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. అంతే కాకుండా గ్రామ శివారులోని చెరువు లోతోట్టు ప్రాంతం కనబడితే అక్కడే చెత్తను వేస్తున్నారని పలువురు గ్రామస్తులు కార్యదర్శికి సూచించిన పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెత్త నిర్వహణపై ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్‌ను బలోపేతం చేద్దాం



**- రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్**

**చురకలు విలేఖరి,నాగర్ కర్నూల్, డిసెంబర్ 23 :** జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్‌ను బలోపేతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కో కన్వీనర్ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి విజయకుమార్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టీయూడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్ కర్నూలు జిల్లా హాడ్ హాక్ కమిటీని జరిగిన జిల్లా సమావేశంలో టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా దూమర్ల భాస్కర్,కో కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్ట్ పద్మనాభరావు,చారగొండ బాలకృష్ణ రవికాంత్ పులి జ్వాలా, నాగన్న,పాండులనుఎన్నుకున్నారు. బాలకృష్ణ అచ్చంపేట,నాగన్న కొల్లాపూర్ ,నాగర్ కర్నూల్ పద్మనాభరావు, శ్రీనివాసరెడ్డి,కల్వకుర్తి రవి జ్వాల పాండులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండి విజయకుమార్ మాట్లాడుతూ సంగం జిల్లాలో బలోపేతం చేసేందుకు త్వరలో నియోజకవర్గాల వారిగా సమావేశాలు నిర్వహించి నూతనంగా సభ్యత్వాలను నమోదు చేయాలని అన్నారు. కమిటీ సభ్యులంతా ఐకమత్యంగా పనిచేసే అతి త్వరలో జిల్లా మహాసభలను ఏర్పాటు చేసుకునేందుకు కార్యక్రమాలను ఉధృతం చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల అక్రిడేషన్లు వారి హక్కుల సాధన కోసం టియుడబ్ల్యూ జేఎఫ్ ముందుండి పోరాటం చేస్తుందని అందుకు జిల్లాలోని జర్నలిస్టులందరూ ఐక్యమత్యంతో ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు నరసింహ, శివ తిరుపతి, వెంకట్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వెహికల్ చెకింగ్ చేస్తున్న పోలీసులను నెట్టివేసిన వ్యక్తి అరెస్ట్



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, డిసెంబర్ 23 :** సాయంత్రం ఐలాపూర్ గ్రామ శివారులో కోరుట్ల ఎస్సై-2 రామచంద్రం గారు, కానిస్టేబుల్ ఏ. రాజేశ్వరరావు సహా ఇతర సిబ్బందితో కలిసి వెహికల్ చెకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన చెట్టి కనకరాజు (వయస్సు 40 సంవత్సరాలు, వడ్డెర కులం) మద్యం సేవించి మోటార్ సైకిల్ నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా అతనిలో 79 శాతం ఆల్కహాల్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అనంతరం అతని వివరాలు తెలియ జేయాలని పోలీసులు కోరగా, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ఏ. రాజేశ్వరరావును చేతితో నెట్టివేసి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడు. ఈ ఘటనపై కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెట్టి కనకరాజుపై కేసు నమోదు చేసి, అతన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పుష్కరఘాట్‌లను పరిశీలించిన ఉన్నత అధికారులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో జగిత్యాల జిల్లా లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్,తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ హైదరాబాద్ కార్యాలయ అధికారి సాయితేజ మండలంలోని అన్ని పుష్కర ఘాట్ల అభివృద్ధి కొరకు కావలసిన పనులను మంగళవారం పర్యవేక్షించారు. వసతులు తదితర సౌకర్యాలును నమెదు చేసుకున్నరు. వారి వెంట తాహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో వరప్రసాద్ ,ఇఓ విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,డిసెంబర్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లిలో 2235 గొర్రెలకు 346మేకలకు,కప్పరావుపేటలో 138 గొర్రెలు, మేకల కు మంగళ వారం ఉచిత నట్టల నివారణ మందులను త్రాగించి నట్లు మండల పశువైద్యాదికారి శ్రీప్రియ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచులు భూపెల్లి రాజయ్య,మేకల పోచయ్య,ఉప సర్పంచ్ గంగయ్య,గొర్రెల, మేకల కాపరులు పొడేటి సతీష్ లచ్చన్న.నీలయ్య.వెంకటేష్.కొమురయ్య. అంజన్న.లింగన్న కుమార్,మాదాసు నర్సయ్య,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గోండుగూడెం గ్రామ పంచాయితీ పాలక వర్గాన్ని సన్మానించిన ఎస్టీ హాస్టల్ సిబ్బంది



**చురకలు విలేకరి బీర్‌పూర్ డిసెంబర్ 23 :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ గొండుగూడెం పాలకవర్గాన్ని గ్రామానికి చెందిన ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఏకగ్రీవంగా ఏర్పడిన ఏకైక గ్రామపంచాయతీ గొండుగూడెం అని అభినందనలతో ముంచేత్తరు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గం పాలనలో కొత్తదనం చూపించి గ్రామంలో తమ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులతో ముందుకు వెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సభ్యులు సర్పంచ్ పురుక దీపకల్పన, పేంద్రం సీతారాం ఉపసర్పంచ్ , వార్డు మెంబర్లు మాధవి శ్యామల, పెంద్రం రాకేష్, పెంద్రం సింధు, చక్రం సత్తావ, చాకటి మణిరత్నం హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్. ఉపాధ్యాయులు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యే కాదా..?

**-ప్రజా ఆస్తులు పరిరక్షించే బాధ్యత ఎమ్మెల్యేకు లేదా.?**
**-సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలి**
**-యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాల్సిన అవశ్యకత ఉంది**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 23 :** జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యే కాదా అని, ప్రజా ఆస్తులు పరిరక్షించే బాధ్యత ఎమ్మెల్యేకు లేదా అని,సెట్బ్యాక్ లేకుండా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని, యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాల్సిన అవశ్యకత ఉందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే రాజకీయాల్లో కొనసాగుతానని వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని, యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యే కారణం కాదా అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.జగిత్యాల మున్సిపాలిటీ యావర్ రోడ్డును 100 ఫీట్ల విస్తరణ చేయాలని తీర్మానం చేస్తే,కాంగ్రెస్కు ఎక్కడ పేరు వస్తుందోనని ఏడాదిన్నర నివేదికను తొక్కి పెట్టి,ఎన్నికల్లో లబ్ది కోసం యావర్ రోడ్డు విస్తరణ తెరపైకి తెచ్చారన్నారు.యావర్ రోడ్డును 100 ఫీట్ల విస్తరణ చేయాలని ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను టౌన్ ప్లానింగ్ 2017జూన్లో ప్రభుత్వానికి సమర్పించారని,సంజయ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాలు జాప్యం చేశారని, 2021 జూన్ 14న 100 ఫీట్ల కోసం జిఓ 94 ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండేళ్ల తర్వాత 2023 ఆగస్టులో టిడిఆర్ ను తెర పైకి తీసుకువచ్చారని,పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ ఎందుకు విస్తరణ చేయలేదని ప్రశ్నించారు.యావర్ రోడ్డు విస్తరణ చేపట్టడం మీ బాధ్యత కాదా అని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 జూన్ 2024 సీఎం రేవంత్ రెడ్డికి యావర్ రోడ్డు విస్తరణ ఆవశ్యకతపై తాను లేఖ రాశానని,దీంతో సీఎం స్పందించి,అధికారులను ఆదేశించగా సుమారు 100కోట్ల వ్యయం అవుతుందని కలెక్టర్ సీఎంకు నివేదించారని గుర్తు చేశారు.యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణమై ప్రజలకు జవాబు చెప్పలేక..ఎమ్మెల్యే డా.సంజయ్ ఇప్పుడు కొత్తగా యావర్ రోడ్డు విస్తరణ చేపడుతానని అంటు న్నారని,ఇన్నాళ్లు విస్తరణ చేపట్టడానికి అడ్డుకున్నదెవరో చెప్పాలన్నారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు, ఆక్రమణలను తొలగించాలని అధికారులకు లేఖ రాస్తే ప్రజలకు ఇచ్చే నోటీసులో కూడా తన పేరు పెట్టారని,ఆక్రమణలు మాత్రం తొలగించలేదన్నారు. అధికారులతో రివ్యూలో మున్సిపల్ అనుమతికి విరుద్ధంగా చేపట్టిన ఆక్రమణలు తొలగించాలనే మాటలు ప్రకటనలకే పరిమి తయ్యాయన్నారు.పెట్రోల్ బంక్ ఆక్రమణలు తొలగించడం శాసన సభ్యుడికి సంబంధం లేదా,ఆక్రమణలు తొలగించాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు.కొత్త బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఆక్రమణలకు కోర్టు చట్టబద్ధత కల్పించ లేదని,మున్సిపల్ చర్యలు చేపట్టాలని పేర్కొందని,కిబాల ఒరిజినల్ డాక్యుమెంట్ సమర్పించకపోవడంతో, ఎటువంటి టైటిల్ లేదని కోర్టు స్పష్టంగా పేర్కొందన్నారు.నాలుగు దశాబ్దాలుగా ప్రజా ఆస్తులు.దేవాలయ భూములు కాపాడింది జీవన్ రెడ్డేనన్నారు. బాధ్యత గల పౌరుడిగా ప్రజా ఆస్తుల సంరక్షణ కోసం కృషి చేసున్నానని,కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉంది కాబట్టే..కండువా కప్పుకొని మాట్లాడుతున్నానని, జగిత్యాలలో వాణిజ్య సముదాయాలు నిర్మించడంతో మున్సిపల్కు ఏటా రెండు కోట్ల ఆదాయం సమకూరుతుందని,ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు ప్రభుత్వ విధానమన్నారు.ఆక్రమణలు, సెట్ బ్యాక్ లేని నిర్మాణాలు కళ్ళకు కనపడడం లేదా,వీటిపై ఎమ్మెల్యేకు బాధ్యత లేదా అని,పాత్రికేయులు, ప్రజా సంఘాలకే బాధ్యత ఉందా అని అన్నారు.ప్రజా ఆస్తులు ఆక్రమణకు గురి అవుతుంటే.. కాపాడవలసిన బాధ్యత ఎమ్మెల్యేకు ఉందని, ఎమ్మెల్యే చేతిలో ఉన్న పనిచేయకుండా పదేళ్ల పాటు చేసే పాపాలు చేసి, ఇప్పుడు యావర్ రోడ్డు విస్తరణ చేపట్టకపోతే రాజకీయాల్లో కొనసాగనని వ్యాఖ్యానించడం విస్మయం గొలుపుతుందని,సెట్ బ్యాక్లేని, ఆక్రమణలు చేసి నిర్మించిన భవనాలు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తొలగించవచ్చని,ఆక్రమణలు తొలగించడం మున్సిపల్ బాధ్యత అని,ప్రజా జీవితంలో ఎమ్మెల్యే పదవి ఎవరికి శాశ్వతం కాదని,రాజకీయంలో కొనసాగుతారా లేదా అనేది ప్రజలు నిర్ణయిస్తారని, ఎమ్మెల్యే ముందుగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన భవనాలు,ఆశ్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

### కరీంనగర్ పోలీసులకు సైబర్ నేరాలు,

# డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన సదస్సు

**-ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**
**-నకిలీ నోట్ల గుర్తింపు, డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై పోలీసులకు శిక్షణ**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 23 :** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని 'అస్త్ర'హాలు నందు (ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్) కార్యక్రమం నిర్వహించారు.డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీనోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు .నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు.ఈ సదస్సులో క్రింది అంశాలపై కూలంకషంగా వివరించారు:

**సైబర్ మోసాలు:** ఇటీవల సంచలనం సృష్టిస్తున్న 'డిజిటల్ అరెస్ట్', లాటరీ స్కామ్లు మరియు అనుమానాస్పద లింక్ల ద్వారా జరుగుతున్న నేరాలు.సురక్షిత లావాదేవీలు యూపీఐ నెఫ్ట్ ఆర్టిజిఎస్, ఐ ఎం పి ఎస్ వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా యూపీఐ పిన్ భద్రత గురించి వివరించారు.

**నకిలీ నోట్ల గుర్తింపు:** అసలు నోట్లకు, నకిలీ నోట్లకు మధ్య ఉండే తేడాలను ఎలా గుర్తించాలి మరియు నోట్ రీఫండ్ నియమాల గురించి అవగాహన కల్పించారు.

**ఫిర్యాదుల విధానం:** డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు లేదా మోసపోయినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఆర్బీఐ అంబుడ్స్మన్ సేవలను ఎలా పొందాలి అనే విషయాలను వివరించారు.నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ప్రయోజనాలు మరియు సైబర్ భద్రతా చిట్కాలను పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్గా వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ,ఆర్బీఐ అధికారులు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్ ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ, కమీషనరేటుకు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## టిఎన్జీఓ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 23 :** ఈరోజు జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.టిఎన్జీఓ భవన్లో ఉద్యోగులందరి సమక్షంలో కేక్కట్ చేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్లకు,జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలయజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా నాయకులు మహమూద్,సాహెద్ బాబు,రవి చంద్ర,రవీందర్,రవి కుమార్,రాజేశం, సుగుణాకర్, శ్రీనివాస్ స్వామి,మధుకర్,సునీత్ కుమార్,భువనేశ్వర్, ప్రమోద్, మమత, శ్రావణి,ఇంద్రజ, విజయలక్ష్మి,శైని మాధ్యూ,భాగ్యలక్ష్మి, యశోదమ్మ, సువర్ణ,అరుణ,శ్రీనివాస్,శ్రీకాంత్,సోహైల్,రాజమల్లయ్య,మహేందర్, నవీన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్లో చేరిన మేడారం తండా సర్పంచ్



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 23 :** సారంగాపూర్ మండలంలోని మేడారం తండా గ్రామ పంచాయితీ సర్పంచ్గా ఎన్నికైన భూక్య సరిత చిరంజీవి మంగళవారం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి దావ వసంత పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తేలు రాజు,వోడ్నాల జగన్, భాస్కర్ నాయక్,సుమన్ నాయక్,రాజమల్లు,రమేష్,వార్డు సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు విలేకరి,కోరుట్ల,డిసెంబర్ 23 :** ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలని బూత్ లెవల్ అధికారులను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత ఆదేశించారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో కోరుట్ల, మెట్పల్లి మండలాలకు చెందిన బిఎల్వోలు, సూపర్వైజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ వారిగా మ్యాపింగ్, ఓటర్ల వారసుల వివరాలను ఎలా నమోదు చేయాలో అవగాహన కల్గి ఉండాలన్నారు. ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో పారదర్శకంగా రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహసీల్దార్ కృష్ణచైతన్య, మండలాలకు చెందిన బివిల్వోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలు

**-యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది**
**-అన్ని మతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**-క్రైస్తవ క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), డిసెంబర్ 23 :** క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలని,యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పవని ఆయన బోధనలు అందరూ అనుసరించదగినవని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అన్ని మతాల వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పరమత సహనం పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. క్రైస్తవ సోదర,సోదరీమణులందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.శాంతి,జాలి,కరుణ,దయ, ప్రేమ త్యాగం వంటి పదాలకు నిదర్శనం క్రీస్తు అని ఆయన తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపుకోవాలని ఆయన సూచించారు.యేసు క్రీస్తు జన్మ పవిత్రమైనదని, క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం పాస్టర్లు దూడ మహేష్,మంథని మార్క్, అజ్మీరా దయారాజు,కలువల శామ్యూల్,సంఘ పెద్దలు ఎంకే జోసఫ్,రామగిరి కుమార్, అందే రమేష్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# శివపరాశక్తి పీఠంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 23 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి వార్డు సభ్యులను శివ పరాశక్తి పీఠాధిశులు మనోహర్ రాజు పూలమాలలు వేసి శాలువాలు కప్పి మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శివ పరాశక్తి పీఠాధిశులు మనోహర్ రాజు సర్పంచు ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి వార్డు సభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పరచాలని మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని ఆయన వారికి సూచించారు.

# మరమ్మతుల దృశ్య విద్యుత్ సరఫరా నిలిపివేత



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని 33/11 కె సబ్‌స్టేషన్ కు వచ్చె 33 కెవి గోదుర్ ఫీడర్ మరియు 33 కెవి ఇబ్రహీంపట్నం ఇంటర్ లింకింగ్ కొరకు పనులు జరుగుతున్నందున బుధవారం ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదనీ ఇబ్రహీంపట్నం ఎఇ సతిఇ మంగళవారం పెర్కోన్నారు.ఈసందర్భంగా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వేములకుర్తి,బర్దిపూర్, మూలరాంపూర్ గ్రామాల పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించలని ఎఇ సుచించారు.

# యువత రంజిత్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**-గ్రూప్ 3 ఉద్యోగికి ఘనంగా సన్మానం**
**-అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 23 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఇటీవలే వెలువడిన గ్రూప్ 3 ఫలితాల్లో గర్జనపల్లి గ్రామ ముద్దు బిడ్డ విద్యా కుసుమం గుడిసె రంజిత్ కుమార్ ట్రెజరరీ శాఖలో సీనియర్ అకౌంటెంట్ గా ఉద్యోగం సాధించిన నేపథ్యంలో రంజిత్ కుమార్ తో పాటు వారి అమ్మానాన్నలకు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం స్వీట్ల పంపిణీ కూడా చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ యువత రంజిత్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువత చెడు మార్గాల్లో ప్రయాణించొద్దని హితవు పలికారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా, అమ్మనాన్నల కన్న కలలు సాకారం చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య, లింగంపల్లి శంకర్, మల్యాల నరేష్ కుమార్, గజ్జెల శ్రీనివాస్, ఇసంపల్లి అజయ్ కుమార్, గజ్జెల అశోక్, దొబ్బల సుధీర్, ఇసంపల్లి కొమురయ్య, సుమన్, కమలాకర్, రాజయ్య, నాగరాజు, నర్సయ్య, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల పాఠశాలలో సమావేశం

**-హాజరైన మాజీ ఎమ్మెల్యే చాడ, ఆర్డీవో మహేశ్వర్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 23 :** కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక వికలాంగుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని మానసిక వికలాంగుల పాఠశాలలో ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది.సమావేశములో కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) మహేశ్వర్, ప్రముఖ డాక్టర్ జ్యోతి, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్ తో పాటు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. 35 సంవత్సరాలకు పైగా ఎంతోమంది సహకారంతో నిర్వహించబడుతున్న మానసిక వికలాంగుల పాఠశాలలో చదువున్న విద్యార్థులు రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నారు.పాఠశాలలో ఎక్సర్సైజులు, ఫిజియోథెరపీ, స్పీచ్ తెరపి మూలంగా విద్యార్థుల్లో మానసిక పరివర్తన పెరుగుతోంది. విద్యార్థులే స్వయంగా పేపర్ ప్లేట్లు, కొవ్వొత్తులు,చాక్ పీసులు,సర్ఫ్, ఫినాయిల్ లాంటివి తయారు చేస్తున్నారు.



# గోదావరిఖనిలో ఆదర్శ నేత్రదానం

**- విషాదంలోనూ నేత్రదానం ఇద్దరికి చూపు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 23 :**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు సిరిమల్ల కొమురయ్య (75) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి పెద్దను కోల్పోయిన బాధలోనూ ఆయన కుటుంబం మానవత్వానికి పెద్దపీట వేసింది. మృతుడు కొమురయ్య కార్నియాలను మంగళవారం దానం చేసి ఇద్దరు అంధులకు చూపును అందించారు.భార్య లక్ష్మీ, కొడుకులు-కోడళ్ళు మల్లేష్%-రమ్య, సంపత్-రేఖ, శ్రీకాంత్-%భవాని, సంధ్య-గంగరాజు సమ్మతితో సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. విషాద సమయంలోనూ సేవాభావాన్ని చాటిన కొమురయ్య కుటుంబానికి పలువురు జోహార్లు అర్పించారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్.వాసు, వెద్దీ అనంతరాములు, కవిత, రామన్న, రఘురాం తదితరులు అభినందించారు.

# పివి సంస్కరణాలవల్లే.. దేశం ముందుకు..

**-హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య**
**-హుజురాబాద్లో పివి వర్ధంతి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 23 :** నాడు ప్రధానిగా పివి నరసింహారావు అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ఫలితంగానే నేడు మన దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతోందని మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళ వారం పివి వర్ధంతిని సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని హుస్నాబాద్ క్రాస్ రోడ్డు వద్ద పివి విగ్రహం వద్ద పలువురు నివాళులర్పించారు. పివి అమర్ రహే అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.. సరళీకృత ఆర్థిక సంస్కరణల ద్వారా పివి విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని,సాంకేతికతను ప్రోత్సహించారని అన్నారు.పివి సంస్కరణల ఫలితంగా దేశంలో పేదరికం తగ్గిందని, అంతర్జాతీయ కంపెనీలు దేశానికి వచ్చి పెట్టుబడులు పెట్టాయని,తద్వారా నిరుద్యోలకు కోట్లాది ఉద్యోగాలు వచ్చాయని అన్నారు.అయన గొప్ప రాజనీతిజ్ఞుడని,దార్శనికుడని,నాడు విదేశాంగ మంత్రిగా గొప్ప దౌత్యనీతిని అవలంభించారని,అన్ని దేశాలతో సత్సంబంధాలు నిలదొక్కుకునేలా చేసారని ప్రశంసించారు.పివి మన ప్రాంతానికి చెందినవాడు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,పివి సాహిత్యపీఠం ప్రధాన కార్యదర్శి విష్ణుదాసు గోపాల్‌రావు,వేముగంటి రవీందర్ రావు,వివిధ సంఘాల నాయకులు చందుపట్ల జనార్దన్, పొడిశెట్టి వెంకట్రాజం,మనోజ్, ధర్మపాల్,కొండా గణేష్,ఇందుర్తి వెంకట నరేష్,పందిళ్ళ విజేందర్,కరాటే రమేష్, భీమగోని సురేష్,వేల్పుల ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి, సదానందం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### బిహార్ సీఎం నితీష్ కుమార్ వైఖరిపై

# జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం కన్నెర్ర

**-ముస్లిం డాక్టర్ హిజాబ్ తొలగించిన సీఎం నితీష్ కుమార్ ను పదవి నుండి తప్పించాల్సిందే**
**-నితీష్ కుమార్ సీఎం హోదాలో మహిళా లోకాన్ని ఘోరంగా అవమాన పరిచారు**
**-తెలంగాణ చౌక్‌లో పెద్ద ఎత్తున జమాతే ఇస్లామీ మహిళల నిరసన..పోలీసు స్టేషన్లో ఫిర్యాదు**





**చురకలు ప్రతినిధి,కరీంనగర్ డిసెంబర్ 23 :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ముస్లిం మహిళ డాక్టర్ అని చూడకుండా హిజాబ్ ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ..మహిళా లోకానికి జరిగిన అవమానంగా పరిగణిస్తూ నగరంలోని తెలంగాణ చౌక్ లో, మంగళవారం జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం మహిళలు, యువతులు నిరసన చేపట్టారు. అనంతరం కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో సీఎం నితీష్ కుమార్ పై లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సయ్యదా సాజిదా బేగం, జిల్లా అధ్యక్షురాలు హాఫ్సా ఫాతిమా, గ్రామీణ అధ్యక్షురాలు అయేషా సుల్తానలు మాట్లాడుతూ.. సీఎం హోదాలో ఉన్నానని సోయి మరిచి నితీష్ కుమార్, చేసిన దౌర్భాగ్యపు పనికి ముస్లిం సమాజానికి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 15న సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆయుష్ వైద్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న సమయములో ఆయుష్ డాక్టర్ గా నియమకమైన నుస్రత్ పర్వీన్ బురా?లో హిజాబ్ ధరించి వచ్చిన డాక్టర్ ను, మహిళ అని చూడకుండా బలవంతముగా ఆమె ముఖముపై ఉన్న హిజాబ్ ను తొలగించి సీఎం హోదాలో నితీష్ కుమార్ చేసిన పని సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. సీఎం హోదాకు నితీష్ కుమార్ కళంకం తీసుకొచ్చారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ముస్లిం మహిళల రక్షణకు ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉభయ రాష్ట్రాల్లో జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సీఎం నితీష్ కుమార్ పై ఫిర్యాదులు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం నితీష్ కుమార్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తెలంగాణ డిజిపికి, పోలీసు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. సీఎం నితీష్ కుమార్, ముస్లిం మహిళలకు తక్షణమే క్షమాపణలు చెప్పకపోతే దేశవ్యాప్త ఆందోళనకు జమాతే ఇస్లామీ హింద్ శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జమాతే ఇస్లామీ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్, జమాతే ఇస్లామి నగర నేత ఖైరోద్దీన్, ఎంపీజే జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్, నగర ఎంపీజే అమ్మార్ లతీఫీ, ఎంపీజే మహిళా విభాగం నాయకురాళ్లు అయేషా సమీన్, జరీనా తబస్సుమ్, ఆయేషా సిద్ధిఖ, జీనత్ ఫాతిమా, గౌసియా బేగం, అడ్వకేట్ అదీబా, జీఐవో విభాగం సుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాల విద్యార్థినికి అభినందన



**చురకలు ప్రతినిధి,కొత్తపల్లి, కరీంనగర్ డిసెంబర్ 23 :** నగరంలోని ఆర్టీసీ వర్క్ షాపు, సూర్య నగర్ లో గల బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని పి. అరుణకు ప్రభుత్వ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ విభాగంలో సీటు పొందింది. ఈ సందర్భంగా బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ మహమ్మద్ అబ్దుల్ ఖుద్దుస్ విద్యార్థిని పి.అరుణ ను పూల బొకే, శాలువాతో అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ ఖుద్దూస్ మాట్లాడుతూ బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాలలో చదివే విద్యార్థులకు, ప్రత్యేకమైన శ్రద్ధతో విద్యను బోధించడం వల్లే ఇక్కడ చదివిన విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ఉచిత సీట్లు పొందగలుగుతున్నారని చెప్పారు ఒకేషనల్ విద్యపై ప్రజల్లో ఉన్న అపోహలను, బ్లూమింగ్ కళాశాలలో చదివిన అరుణ పటాపంచలు చేసి ప్రభుత్వ సీటు పొందడం కళాశాలకు గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో అరుణ ప్రభుత్వ ఉద్యోగం సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 23 :** ఎల్లారెడ్డిపేట మండలం శ్రీ బుగ్గ రాజేశ్వర్ తండా గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన గిరిజన నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సమక్షంలో ఏఎంసి డైరెక్టర్ ధరావత్ గణపతి నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ను చిన్నాభిన్నం చేసి వేల కోట్ల అప్పులు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఇది ప్రజా పాలన అందిస్తున్న పేదల ప్రభుత్వమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన అజ్మీర మోహన్ నాయక్,ప్రకాష్ నాయక్,రాజు నాయక్,బానోత్ నరేష్ నాయక్,మాలోత్ ప్రవీణ్ నాయక్,భూక్య రమేష్ నాయక్,అజ్మీర తిరుపతి నాయక్,గుగులోత్ నరేష్ నాయక్,అజ్మీర గణేష్ నాయక్,ధరావత్ సుధాకర్ నాయక్,గుగులోత్ మోహన్ నాయక్, నౌషా లాల్ నాయక్,భాను రవి నాయక్‌లు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన గిరిజన నాయకులను సంగీతం శ్రీనివాస్ అభినందించారు.

# గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలి

**-రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 23 :** గ్రామాల అభివృద్ధిలో నూతన పాలకులదే కీలక పాత్ర అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది .. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు డి. సి.సి.అధ్యక్షులు ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ కలిసిన కాంగ్రెస్ పార్టీ కన్నాల ఎలక్షన్ ఇన్చార్జి గుండేటి రాజేష్ .కన్నాల గ్రామపంచాయతీ సర్పంచ్ మల్కరామస్వామి.. కన్నాల గ్రామపంచాయతీ మీ సహాయ సహకారాలతో తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలపాల అనే లక్ష్యంతో ఉన్నానని సర్పంచ్ కోరగా మంత్రి స్పందించి గ్రామాభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తన సలహాలు సూచనలు తీసుకుంటూ తనకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని అన్నారు.. ఉపసర్పంచ్. చాంద్ పాషా.వార్డు మెంబర్లు. బుజ్జక్కప రాజేశ్వరి. సాజిద్ పాషఏసజ్జు. క్రాంతి.సరేందర్.. కుడికాల సురేష్. సిరిపురం శ్రీధర్..రామచందర్.. సంతోష్.. తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.



# ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందిస్తున్నాం









**మొదటి పేజీ తరువాయి...**ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరిగిందన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక ద ృష్టి సారిస్తూ ముఖ్యంగా హత్యలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్, ఆన్లైన్ మోసాలు వంటి కేసుల్లో నేరస్తులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా పెండింగ్ కేసుల పరిష్కారంలో కూడా గణనీయమైన పురోగతి సాధించాం.మహిళలు, బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇందుకోసం షీ టీమ్స్, ఏ హెచ్ టిసి, బరోసా సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, మహిళల పై జరిగే నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానం అనులు చేయడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టామన్నారు. అదే విదంగా జిల్లా పోలీస్ శాఖ ద్వారా సురక్షిత ప్రయాణం, పోలీస్ పాఠశాల వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడంలో విజయం సాధించామన్నారు. టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్ దిశగా అడుగులు వేయడం జరిగిందని, సి సి టి వి నెట్వర్క్, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడం మరియు ప్రజలకు మెరుగైన భద్రత సేవలు అందించడంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది బహర్నిశలు కష్టపడి చేసిన సేవలు ఉన్నాయి అని వారి నిబద్ధతకు ఈ సందరరేగా అభినందనలు తెలిపారు. అదే విదంగా జిల్లా ప్రజలు పోలీసులకు అందిస్తున్న సహకారం అభినందనీయం అని భవిష్యత్తులో కూడా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలన్నారు.

**నమోదైన నేరాలు....**

2025లో జిల్లాలో 5,620 నేరాలు నమోదు కాగా, 2024లో నమోదైన 5,919 కేసులతో పోలిస్తే 229 కేసులు తగ్గాయని తెలిపారు. 2024తో పోలిస్తే 2025లో నమోదైన కేసులు 5.05 శాతం తగ్గాయి.

అత్యధిక నేరాలు...మగిత్యాల టౌన్ పోలీస్ స్టేసన్-770 కేసులు, అత్యల్ప నేరాలు? బుగ్గారం పోలీస్ స్టేషన్-135 కేసులు నమోదు కావడం జరిగింద న్నారు. హత్యలు, అత్యాచారాలు, ఆవహరణలు వంటి తీవ్ర నేరాలపై ప్రత్యేక ద ృష్టి సారించి, నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.. 2025లో మొత్తం 29 హత్య కేసులు నమోదయ్యాయి. వీటి కుటుంయి కలహాలు, ఆస్తి వివాదాలు, కట్న హత్యలు, చిన్నచిన్న గొడవలు ప్రధాన కారణాలుగా ఉన్నాయని తెలిపారు.

**ప్రాపర్టీ కేసులు (దొంగతనాలు):**

2025లో 381 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 187 కేసులు చేధించి రూ. రూ.2,92,37,439 విలువైన ఆస్తి రికవరీ చేయడం జరిగింది. రికవరీ శాతం (69.85శాతం) అని తెలిపారు.

**ఎస్సీ, ఎస్టీ కేసులు...**

మొత్తం 104 కేసులు నమోదు కాగా, గత ఏడాదితో పోలిస్తే 5 కేసులు తగ్గాయన్నారు.

**పీడీఎస్ రైస్ కేసులు:-** 19 కేసులు నమోదు చేసి, 1,135.69 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**ఇసుక అక్రమ రవాణా:** 234 కేసులు, 410 నిందితులు, 260 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

గేమింగ్ యాక్ట్: 167 కేసులు నమోదు చేసి, రూ.30,62,036 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్** మొత్తం 9,290 కేసులు నమోదు చేయగా, 14 మందికి జైలు శిక్షలు విధించ మన్నారు.

**రోడ్డు ప్రమాదాలు:** 2024తో పోలిస్తే 2025లో ప్రమాదాల సంఖ్య పెరిగిన ప్పటికీ, మృతుల సంఖ్య తగ్గిందని తెలిపారు. ప్రమాదాలు నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అధిక శబ్దం చేసే 130 మోడిఫైడ్ సైలెన్సర్లు తొలగించామన్నారు.

**మాదక ద్రవ్యాల నియంత్రణ:**

2025లో ఇప్పటి వరకు 24,220 కిలోల గంజాయి స్వాధీనం చేసి, 36 కేసులు, 203 నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. మాదకద్రవ్యాల నివారణే లక్ష్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో 189 యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వీటితో పాటు పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. యువతలో గంజాయి దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో విజేతలకు ప్రథమ బహుమతి రూ.15,000, ద్వితీయ బహుమతి రూ.10,000, త ృతీయ బహుమతి రూ.5,000 అందజేశామన్నాడు.

**రౌడీ షీట్స్:**

ప్రస్తుత సంవత్సరంలో తరచుగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై మొత్తం 76 హిస్టరీ షీట్లు ఓపెన్ చేయగా, అందులో హత్య కేసుల్లో పాల్గొన్న నేరస్తులపై 33 రౌడీ షీట్లు ఉన్నాయన్నారు.

**పీడీ యాక్ట్:**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పరిధిలో 2025 సంవత్సరంలో 01 పీడీ యాక్టులు నమోదు చేయడం జరిగిందన్నారు.

**డయల్ 100:**

డయల్ 100 కాల్ ద్వారా జిల్లాలో ఏ ప్రాంతం నుండైనా నేర సమాచారం అందుకున్న 4 నిమిషాల వ్యవధిలో బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది. మొత్తం 30,954 డయల్-100 కాల్స్ అందగా, వాటిలో 130 కేసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశామన్నారు.

**గల్ఫ్‌లో ఛీటింగ్ కేసులు:**

గల్ఫ్‌కు పంపిస్తానని మోసం చేసిన 44 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.

**అక్రమ వడ్డీ:**

అధిక వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై 07 కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు.

**ఆపరేషన్ స్మైల్, ముస్కాన్- 11:**

2025 సంవత్సరంలో జనవరి, జూలై నెలల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్-11 కార్యక్రమాలు నిర్వహించి, 76 మంది పిల్లలను రక్షించి, వారి కుటుంబాలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

385 గ్రామ పంచాయతీలకు 2వ

**సాధారణ ఎన్నికలు-2025:**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి (యం సి సి) అమలులో భాగంగా 21 కేసులు నమోదు చేసి 21 మంది నిందితుల నుంచి రూ.2,07,643.50 విలువైన 318.76 లీటర్ల ఐ యం ఎఫ్ ఎల్ మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా 34 కేసులు నమోదు చేసి 34 మంది నిందితుల నుంచి రూ.80,800 విలువైన 199.5 లీటర్ల ఐ డి మద్యం (గుడుంబా)ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**సంచలనాత్మక కేసులు:**

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 5 సంవత్సరాల బాలిక హత్య కేసును 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడం ప్రజల ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 25 చోరీ కేసుల్లో నిందితుడిని పట్టుకుని రూ.25 లక్షల విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. జగిత్యాల పట్టణంలో జరిగిన డకాయితీ కేసును ఛేదించి 3 మందిని అరెస్ట్, నిందితుడిపై పి.డి. యాక్ట్ నమోదు చేశామని తెలిపారు.

**సైబర్ నేరాలు::**

2025లో 1,351 సైబర్ ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రూ.1.72 కోట్ల నగదు బాధితులకు తిరిగి అందించామని తెలిపారు. మొత్తం 1,079 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.

**సిఇఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్ల రికవరీ :**

1,551 పోయిన మొబైల్ ఫోన్లు గుర్తించి, ..3.10 కోట్ల విలువైన ఫోన్లు బాదితులకు అందించామని తెలిపారు.

**లోక్ అదాలత్, కోర్ట్ వెర్టికల్స్:**

సమాజంలో నేరాలకు పాల్పడిన ఎవరూ శిక్షల నుండి తప్పించుకోవద్దని, పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వ యంతో వ్యూహాత్మకంగా విచారణలు చె పట్టి, సటిష్టమైన న్యాయ నిరూపణ ద్వారా ఈ సంవత్సరం 100 కేసులలో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఐదు విడతల లోక్ అదాలతుల ద్వారా 9,595 కేసులు పరిష్కరించానని తెలిపారు.

**బందోబస్తు:**

విఐ పి, వి.వి.ఐ.పి సర్యటనలతో పాటు ధర్మపురి బ్రహ్మోత్సవాలు, పెంబట్ల మహాశివరాత్రి, పెద్దాపూర్ మల్లన్న, కొండగట్టు హనుమాన్ జయంతి, గణేష్ నవరాత్రులు, రంజాన్, మల్లన్న పేట జాతర వంటి అన్ని పండుగలు, జాతరల బందోబస్తు కార్యక్రమాలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించమని, గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా జగిత్యాల జిల్లాలో 11 మంది ట్రాన్స టెండర్లను ట్రాఫిక్ నిర్వహణ విధుల్లో జిల్లా పోలీసుల పర్యవేక్షణలో చురుకుగా భాగస్వాముల్ని చేశారు. హైదరాబాద్ తరువాత ఇంత ముఖ్యమైన ప్రజాసేవ బాధ్యతల్లో ట్రాన్సె జెండర్లను భాగస్వాముల్ని చేసిన రెండవ జిల్లాగా జగిత్యాల నిలిచిందన్నారు.

**సీపీఆర్ శిక్షణ ఫస్ట్ రెస్పాండర్స్ :**

రోడ్ సేఫ్టీలో భాగంగా, అత్యవసర పరిస్థి తుల్లో బాధితులను వెంటనే రక్షించేం దుకు జిల్లా పోలీసులు రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులు, హోటల్ కార్మికులు, సంక్చర్ పాప్ కార్మికులు, పెట్రోల్ బంక్ సిబ్బంది వంటి ఫస్ట్ రెస్పాండర్స్ తో పాటు పోలీస్ సిబ్బందికి సీపీఆర్, ప్రథమ చికిత్స శిక్షణ అందించి, ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

**సిసి కెమెరాలు:**

2025 సంవత్సరంలో జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్కు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగిత్యాల పట్టణంతో పాటు జగిత్యాల టౌన్, రాయికల్, కోరుట, మెట్పల్లి, ధర్మపురి పోలీస్ స్టేషన్లు మరియు కొండగట్టు ఆలయం పరిధిలో ఏర్పాటు చేసిన మొత్తం 383 ఐ టి యం ఎస్ కెమెరాలను అనుసంధానం చె శారు. ప్రజల సహకారంతో ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 672 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి జియో ట్యాగింగ్ చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా కోరుట్ల పట్టణంలో 123, మెట్పల్లి పట్టణంలో 76 కొత్త సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.

**గ్రీవెన్స్ డే:**

ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి గ్రీవెన్స్ డే కు శ్రీకారం చుట్టి ప్రజల వద్ద నుండి 720 ఫిర్యాదులు స్వీకరించి చట్ట ప్రకారం న్యాయం చేయడం జరిగిందన్నారు.

**కమ్యూనిటీ పోలీసింగ్:**

పోలీస్ కళ బృందం ద్వారా 28,500 మందికి అవగాహన కల్పించడం జరిగింది.

**"మై ఆటో ఇస్ సేఫ్":**

సగలు, రాత్రి ప్రయాణాలు మరింత సురక్షితంగా ఉండేలా, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు భద్రత కల్పించే లక్ష్యంతో జిల్లా పోలీసులు కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లోని 2,093 ఆటోల వివరాలు (డ్రైవర్ / యజమాని పూర్తి సమాచారం) నమోదు చేసి, ప్రతి ఆటోకు యూనిక్ నంబర్ తో కూడిన క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామన్నారు.

**యాంటీ-ర్యాగింగ్ కార్యక్రమం.**

విద్యాసంస్థల్లో సురక్షితమైన, గౌరవ ప్రదమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ చట్టాలు, వి ధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ర్యాగింగ్ నివారణపై విద్యా ర్థులను చైతన్యపరచడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ శాక ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 600 మంది పోలీసులు, యువకులు పాల్గొని రక్తదా నం చేశారన్నారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, స్నేహపూర్వక పోలీసు విధానాన్ని అవలంబిస్తూ, జిల్లా పోలీస్ శాఖ బాధ్య తాయుతంగా, జవాబుదారిత నంతో, పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజల రక్షణ కోసం అనుక్షణం పనిచేస్తామని తెలుపుతూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్సి శేషాద్రిని రెడ్డి. డిఎస్సి లు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చందర్, రాములు ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.







### గడ్డి మందు తాగినవారిని 4-5 గంటల్లోపు

# ఆసుపత్రికి తీసుకువస్తే బతికించవచ్చు




**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్,23 :** పారాకుట్ (గడ్డిమందు) తాగిన వారిని 4-5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే వారిని బతికించే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని శివసాయి హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎక్కువగా ఎండోసలాన్ మందు తీసుకునే వారని దానికి విరుగుడు ఉండడంతో దాదాపుగా అందరిని కాపాడగలిగామన్నారు. ఇటీవల ఆత్మహత్యలన్నీ గడ్డి మందుతోనే జరుగుతున్నాయన్నారు. విరుగుడు లేకపోవడం వల్ల చనిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కానీ గడ్డి మందు తాగిన వారిని 4 నుంచి 5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే.. ఏయే సమయంలో ఏ ట్రీట్మెంట్ ఇవ్వాలి, ఏ మందులు ఇవ్వాలనేది సర్కియైన సమయంలో ఇచ్చి ఐదారు దశల్లో చికిత్స అందిస్తూ బ్రతికించగలుగుతున్నామని తెలిపారు. ఇదే 5-6 సంవత్సరాల క్రితం గడ్డి మందు తాగితే 100 శాతం చనిపోయే పరిస్థితి నుంచి 25 శాతం బతికించే పరిస్థితికి తీసుకు వచ్చామన్నారు.ఇప్పటి వరకు మెడికవర్ లో గడ్డి మందు తాగిన 200 మంది షెపెంట్లను ట్రీట్ చేసి 52 మంది దాకా బతికించ గలిగామని వెల్లడించారు. స్పెషల్ ఫిల్టర్లు,అధునాతన చికిత్స సహాయంతో ఇది సాధ్యపడుతుందన్నారు.గడ్డిమందు తాగిన పేషెంట్ను తరలించేటప్పుడు ఆక్సిజన్ను పెట్ట కూడదని తెలిపారు. ఆక్సిజన్తో లంగ్స్లోకి వెళ్లే ప్రమాదముందన్నారు. ఇక స్టోన్బెల్ట్గా పేరున్న జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి ప్రాంతాల్లో కిడ్నీల్లో రాళ్లు ఎక్కువగా వస్తాయన్నారు. ముఖ్యంగా షుగర్,బీపీ ఉన్న వాళ్లు స్టోన్స్ని సరిగా పట్టించు కోకపోవడం, కొంతమంది మామూలు నడుం నొప్పిగా భావించి పేయిన్ కిల్లర్స్ వాడడం అలవాటుగా మారిందని తెలిపారు. దీంతో కిడ్నీలు ఎక్కువగా డ్యామేజ్ అవుతున్నాయన్నారు.తగిన జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యల నుంచి బయటపడవచ్చని తెలిపారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో యూరాలజిస్టు డాక్టర్ రవిశంకర్, క్రిటికల్కేర్ నిపుణురాలు డాక్టర్ పల్లవి, జనరల్ ఫిజీషియన్ వేణుబాబు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్,దాసరి చంద్ర శేఖర్,సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సర్కారు వైఫల్యం

**-రెండేళ్ళలో ప్రభుత్వం చేసింది శూన్యం**
**-పాలకుల ప్రకటనలే తప్ప పరిష్కారం లేదు**
**-జర్నలిస్టులకు అన్యాయం చేసే జీవోలెందుకు?**
**-అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడక**
**-జీవోను వెంటనే సవరించాలి**
**-కొత్త అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలి**
**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**




**చురకలు విలేఖరి,సూర్యాపేట, డిసెంబర్ 23 :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిన మేలు శూన్యమని అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని అన్నారు.అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 జర్నలిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని,జర్నలిస్టులకు అన్యాయం చేసే ఇలాంటి జీవోలెందుకని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే సమీక్షించి సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు జరుగుతుందని,మెజారిటీ జర్నలిస్టులకు, ముఖ్యంగా చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు ఈ జీవోకు పెద్ద తేడా ఏమీ లేదని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న, మధ్య తరహా పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని, లేదంటే పూర్తిగా సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చ రెండేండ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్క రించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. విభిన్న ప్రకటనలతో రెండేళ్లుగా జర్నలిస్టులను అయోమయానికి గురిచేశారని, కమిటీల పేరుతో సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేశారని అన్నారు. జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సరైంది కాదని, ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించక పోవడం శోచనీయమని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే హామీ నుంచి తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న జర్నలిస్టుల పెన్షన్ స్కీం, మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలు మరింత చితికిపోతున్నాయని, అడ్వర్టయిజ్మెంట్లు లేక, రావాల్సిన బిల్లులు రాక పత్రికలు మనుగడ సాగించలేకపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఒకటో తేదీన రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట తాము ధర్నా చేయడం వల్ల ఆగమేఘాల మీద అక్రెడిటేషన్ల జీవో జారీ చేసిందని, మిగతా సమస్యలపై ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి పాల్వాయి జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య, కో-కన్వీనర్లుగా ముషం హరి, లింగాల సాయి, శ్రీరాముల కృష్ణ దోరేపల్లి శ్రీనివాస్,తాందారుపల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), ఒగ్గు సోమన్న,కొంగల సతీష్,షేక్ నజీర్, వంగాల వెంకన్న తదితరులు నియమితులయ్యారు.ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు,జిల్లా మహాసభలు జరుగుతాయని ఫెడరేషన వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు.

# జీవో 252ను సవరించాలి

**-టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి. ఇమ్రాన్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 23 :** మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జివో 252ను సవరించాలని టిడబ్ల్యుజెఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జివో 252 తప్పుల తడకగా ఉందని, జర్నలిస్టులకు అన్యాయం జరిగేలా జివోను రూపకల్పన చేశారన్నారు. జివో 252తో కొద్ది మంది జర్నలిస్టులకు మేలు చేసి మెజార్టీ జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి జివో 252ను సవరించి జర్నలిస్టుల హక్కులను కాపాడాలని కోరారు.

## పోలీసులకు సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 23 :** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని 'అస్త్ర' హాలు నందు (ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్) కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీ నోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు.ఈ సదస్సులో క్రింది అంశాలపై కూలంకషంగా వివరించారు.

**సైబర్ మోసాలు:** ఇటీవల సంచలనం సృష్టిస్తున్న 'డిజిటల్ అరెస్ట్', లాటరీ స్కామ్లు మరియు అనుమానాస్పద లింక్ల ద్వారా జరుగుతున్న నేరాలు.సురక్షిత లావాదేవీలు యూపీఐ నెఫ్ట్ ఆర్టీజిఎస్, ఐ ఎం పి ఎస్ వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా యూపీఐ పిన్ భద్రత గురించి వివరించారు.

నకిలీ నోట్ల గుర్తింపు: అసలు నోట్లకు, నకిలీ నోట్లకు మధ్య ఉండే తేడాలను ఎలా గుర్తించాలి మరియు నోట్ రీఫండ్ నియమాల గురించి అవగాహన కల్పించారు.

**ఫిర్యాదుల విధానం:** డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు లేదా మోసపోయినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఆర్బీఐ అంబుడ్స్మన్ సేవలను ఎలా పొందాలి అనే విషయాలను వివరించారు.నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ప్రయోజనాలు మరియు సైబర్ భద్రతా చిట్కాలను పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్గా వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ,ఆర్బీఐ అధికారులు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్ ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ, కమీషనరేటుకు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

